


పతంజలిశాస్త్రికి కేంద్ర సాహిత్య పురస్కారం

మొత్తం 24 భాషల రచయితలకు అవార్డులు ›10



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA





సాత్విక్ జోడీకి ఖేల్ రత్న

›12 ఇషాసింగ్, హుసా ముద్దీన్‌కు అర్జున క్రీడా పురస్కారాల్లో మెరిసిన తెలంగాణ



గురువారం THURSDAY 21.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 176 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

గురువారం, సూర్యోదయం: 6-41, సూర్యాస్తమయం: 5-47. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: నవమి ఉదయం 9-38 వరకు, తదుపరి దశమి. నక్షత్రం: రేవతి రాత్రి 10-09 వరకు. వర్జ్యం: ఉదయం 10-34 నుంచి పగలు 12-07 వరకు. రాహుకాలం: పగలు 1-36 నుంచి పగలు 2-59 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-23 నుంచి ఉదయం 11-07 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-48 నుంచి పగలు 3-32 వరకు. అమృతకాలం: రాత్రి 7-49 నుంచి రాత్రి 9-22 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# ఆర్థికంపై ఇది శ్వేతపత్రం కాదు; ఎగవేత పత్రం

## అసెంబ్లీలో అధికార, విపక్షాలు ఢీ అంటే ఢీ

## శ్వేతపత్రం విడుదలపై వాడివేడి చర్చ





ఇటు ఆరుగురు మంత్రులు శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అటు ఒకే ఒక్కడు హరీశ్‌రావు.. ఇటు కొలువుదీరిన కొత్త ప్రభుత్వం.. అధికారుల అండదండలు,

అటు విపక్ష స్థానం, మాజీ ఆర్థిక మంత్రి.. అడుగడుగునా అధికార పక్షం అడ్డంకులు, అభ్యంతరాలు.. అయితేనేం హరీశ్‌రావు వేసిన సాధికారిక ప్రశ్నలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రం తెల్లబోయింది. మీ రాజకీయ పగ సాధించడానికి తెలంగాణను బలిచేస్తారా? తెలంగాణ దివాళా తీసిందంటే రేపు ఇక్కడికి పరిశ్రమలు వస్తాయా..? పెట్టుబడిదారులు వస్తారా? హామీలు అమలుచేయలేని మీ అశక్తతను కప్పిపుచ్చుకోవడానికి శ్వేతపత్రాల పేరుతో కోత పత్రాలు, ఎగవేత పత్రాలు అంటూ గణాంకాలతో సహా ఇచ్చిన వివరణకు, అడిగిన ప్రశ్నలకు అధికార పక్షం తడబాటుకు గురైంది. హరీశ్ తర్వాత

- కాంగ్రెస్‌కు సౌలభ్యంగా ఉండేలా శ్వేతపత్రం.. సస్పెండెడ్ ఐఏఎస్‌తో తయారు చేస్తారా?
- తప్పులుగా కర్ణాటక వివరాలు, కాగ్ రిపోర్ట్, బడ్జెట్ నివేదికలు.. అనుకూలమైనవే చేరుస్తారా?
- అప్పులేనా.. ఆస్తులు చూపరా?.. కార్పొరేషన్ల రుణాలు.. ప్రభుత్వ అప్పులవుతాయా?
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై హౌజ్ కమిటీకి సిద్ధమా?.. 6 గ్యారెంటీలు అమలు చేయాల్సిందే
- మేడిగడ్డ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి.. అసెంబ్లీలో మాజీమంత్రి హరీశ్

- వాస్తవాలు చెప్పేందుకే శ్వేతపత్రం విడుదల.. 6 గ్యారెంటీలను ఎగ్గొట్టేందుకు కాదు
- మాకు ఎవర్నీ కించపరిచే ఆలోచన లేదు.. ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేదు
- ప్రతి శాఖ కార్యదర్శి సంతకం చేసి, అందించిన లెక్కలే శ్వేతపత్రంలో పెట్టినం
- కాళేశ్వరాన్ని 80 వేల కోట్లతో కట్టింది అబద్ధం.. 97,449 కోట్లు కార్పొరేషన్ రుణమే
- చట్టాలన్నీ అసెంబ్లీలో చర్చించాకే చేస్తాం.. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

### నా తెలంగాణను కాపాడుకునేందుకు చెప్తున్న



శ్వేతపత్రంలోని లెక్కలకు కాగ్, ఆర్బీఐ, బడ్జెట్ లెక్కలకు ఏ మాత్రం పొంతన లేదు. శ్వేతపత్రంలో అన్నీ తప్పుడు లెక్కలు చూపి సభను పక్కదోవ పట్టిస్తున్నారు. లెక్కలు తప్పని తేలితే.. ఈ లెక్కలు అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. రాజకీయం కోసం రాష్ట్రం పరువు తీయొద్దు. రాష్ట్రం అప్పుల కుప్ప అంటూ ప్రచారం చేసి.. ఒక బీమారీ రాష్ట్రంగా చూపించొద్దు. ప్రపంచానికి రాష్ట్రంపై తప్పుడు మెసేజ్ వెళితే అది తీరని నష్టం చేస్తుంది.

- అక్బరుద్దీన్ ఒవైసీ, మజ్లిస్ పక్షనేత

హైదరాబాద్, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర చిట్టా పద్దుల ఆవర్జాను శ్వేతపత్రంతో బయటపెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్చలో చివరకు తానే తెల్లబోయింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత పాలకులు భ్రష్టు పట్టించారనే వ్యూహంతో లేవనెత్తిన అనేక అంశాలను విపక్ష పార్టీలు తూర్పారబట్టాయి. తాము రిక్తహస్తాలతో ఉన్నామని, తాము ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో జాప్యం జరుగుతుందన్న సంకేతాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇవ్వదలచుకున్నదా? అంటే బుధవారం సభలో జరిగిన పరిణామాలు అవుననే అంటున్నాయి. బుధవారం సభ సమావేశం ప్రారంభం కాగానే ఎంఐఎం శాసనసభాపక్ష నేతగా అక్బరుద్దీన్ ఒవైసీ, సీపీఐ శాసనసభాపక్ష నేతగా కూనంనేని సాంబశివరావును సభ గుర్తించినట్టు స్పీకర్ ప్రకటించారు. ఆ తర్వాత మరణించిన మాజీ శాసనసభ్యులు రామన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల హరీశ్వర్‌రెడ్డి, కుంజా సత్యవతికి సభ్యులు ఘన నివాళి అర్పించారు. అనంతరం సభ్యులకు శ్వేతపత్రం ప్రతులను అందజేశారు. ఆ తర్వాత ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి అంశాలను ప్రస్తావించకుండానే లఘు చర్చను విపక్షాలకు ఇచ్చారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్‌కు అవకాశం కల్పిస్తున్నట్టు ప్రకటించారు. హరీశ్‌రావు లేచి ఇంతపెద్ద శ్వేతపత్రం ఇచ్చి నాలుగు నిమిషాలైనా కాకముందే చర్చ పెట్టడం ›7వ పేజీలో

### అంతా ఖరాబ్‌గా ఉందని మేం చెప్పడం లేదు..



ఈ రోజు వైట్ పేపర్ పెట్టడానికి కారణం.. స్టేట్ ఏదో డెఫిసిట్‌లోకి పోతుందని, రాబోయే కాలంలో ఏం చేయలేని పరిస్థితులో ఉందని, ఈ రోజు ఆర్థిక పరిస్థితులు బాగాలేవని గ్లోబల్ లెవల్‌లో ఫోకస్ చేయడానికి కాదు. ఇది కేవలం బీఆర్‌ఎస్ ప్రభుత్వపు 10 ఏండ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్ మాత్రమే. అప్పులు చేయనిదే ఏ రాష్ట్రమూ ముందుకు పోదు. అప్పులు సరైన విధానంలో ఖర్చు పెట్టారో లేదో రాష్ట్ర ప్రజలకు చెప్పేందుకే శ్వేతపత్రం పెట్టాం.

- మంత్రి శ్రీధర్‌బాబు


పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ ఆస్తులు → క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

### 'జైలు ఊరు మధ్యలో ఉండాలి.. దవాఖాన ఊరవతల ఉండాలె'



అప్పులు తెచ్చి బిల్డింగులు కట్టామని చెబుతున్నారు. వరంగల్ నగరం మధ్యలో ఉన్న నిజాం నవాబుల కాలంనాటి పురాతనమైన సెంట్రల్ జైలు కూలగొట్టి దవాఖాన కట్టారు. ఇది సరికాదు. దవాఖాన సిటీ మధ్యలో కంటే ఊరి చివరి ఉంటేనే బాగుండేది. సచివాలయ పాత భవనాన్ని కూలగొట్టి మళ్లీ అక్కడే ఎందుకు కట్టారు. ఇంకెక్కడైనా అయితే బాగుండేది. -కొండా సురేఖ, మంత్రి

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ సర్కారు విడుదల చేసిన శ్వేతపత్రం ← స్కాన్ చేయండి





నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేవరకు ప్రతి నెలా రూ. 4,000 నిరుద్యోగ భృతి చెల్లింపు

ఇదీ ఎన్నికల ముందు 8.5.2023న హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌లో విస్పష్టంగా ఇచ్చిన హామీ

# నిరుద్యోగ భృతా.. మేమెప్పుడన్నం?

## అసెంబ్లీ సాక్షిగా భట్టి నాలుక మడత

**నిరుద్యోగ భృతి ఇస్తామని మేమెప్పుడూ చెప్పలేదు.. ఉద్యోగాలిస్తామని మాత్రమే చెప్పాం: భట్టి విక్రమార్క**

- నిరుద్యోగులకు 4 వేల భృతి ఇస్తామన్న కాంగ్రెస్
- ఎన్నికలకు ముందు యూత్ డిక్లరేషన్‌లో హామీ
- స్వయంగా ప్రకటించిన యువనేత ప్రియాంక గాంధీ
- ఇప్పుడు ఆ మాటే అనలేదంటున్న భట్టి విక్రమార్క



నిరుద్యోగ యువకులకు ప్రతినెలా రూ.4,000 నిరుద్యోగ భృతిగా ఇస్తామని మేం మాటిస్తున్నాం. ఇది కేసీఆర్ హామీ ఇచ్చినటువంటి, దానికోసం మీరంతా ఎదురుచూస్తున్నటువంటి భృతి కాదు. ఇది తప్పనిసరిగా నిరుద్యోగులకు అందుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వీలైనంత తొందరగా దాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తాం.

- ప్రియాంకగాంధీ



నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారని అడుగుతున్నారు మిత్రుడు.. నిరుద్యోగ భృతి గురించి మేము ఆరు గ్యారెంటీల్లోగానీ.. ఏ హామీల్లోగానీ చెప్పలేదు. మీరు కావాలంటే మళ్లొక్కసారి వెరిఫై చేసుకొని మాట్లాడండి.

-భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం

›2

# కుటుంబం.. అన్నగారి కుటుంబం







- సీఎం తమ్ముడు కొండల్‌రెడ్డికి కాన్వాయ్
- 2+2 గన్‌మెన్ భద్రత కూడా ఇచ్చిన సర్కారు!
- వికారాబాద్ జిల్లా సమావేశంలో సీఎం అన్న
- ఎలాంటి హోదా లేకున్నా పాల్గొన్న తిరుపతిరెడ్డి
- వీళ్లు ప్రజా ప్రతినిధులు కాదు.. ఎలాంటి హోదా లేదు
- అయినా అధికారిక సౌకర్యాలిస్తున్న యంత్రాంగం
- పైగా కేసీఆర్‌ది కుటుంబపాలన అని సీఎం విమర్శలు

1. ఫొటోలో కనిపిస్తున్న అధికారిక కాన్వాయ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ్ముడు కొండల్‌రెడ్డిది. కామారెడ్డిలో ఈ నెల 14న కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన అధికార లాంఛనాలతో అట్టహాసంగా ఇలా తరలివచ్చి పాల్గొన్నారు.

2. ఫొటోలో ఉన్నది కూడా కొండల్‌రెడ్డే.. ఆయనకు పోలీస్ కాన్వాయ్‌తోపాటు 2+2 గన్‌మెన్ భద్రతను కూడా ప్రభుత్వం కేటాయించినట్టు తెలిసింది. ఈ ఫొటోలో కొండల్‌రెడ్డి వెనుక నిలబడిన గన్‌మెన్‌ను చూడవచ్చు.


3. మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన వికారాబాద్ జిల్లా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహిస్తున్న చిత్రమిది. ఇందులో ఎడమవైపు చివరన కూర్చున్న వ్యక్తి పేరు తిరుపతిరెడ్డి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వయానా అన్న. బుధవారం కలెక్టరేట్‌కు వెళ్లి కలెక్టర్ ముందే సోఫాలో కూర్చొని అందరినీ అజమాయిషీ చేసినట్టు తెలిసింది.

హైదరాబాద్, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ): కేసీఆర్‌ది కుటుంబ పాలన.. తెలంగాణ వచ్చినంక ఆ నలుగురు తప్ప ఎవరూ బాగుపడలేదు.. సభలో కూడా వాళ్ల కుటుంబమేనా?.. కొన్నిరోజులుగా సీఎం, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న విమర్శలివి. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపైనే ఆయన విమర్శలు గుప్పిస్తున్నారు. మాటలు ఎన్నయినా మాట్లాడొచ్చు. కానీ చేతలు ఎలా ఉన్నాయన్నదే ప్రశ్న. ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరేడుసార్లు ప్రజాప్రతినిధిగా ప్రజల చేత ఎన్నుకోబడ్డారు. కేటీఆర్ కూడా తెలంగాణ ఉద్యమకాలం నుంచీ ప్రజా ప్రతినిధిగా ప్రజలచేత ఎన్నుకోబడుతున్నారు. కేసీఆర్ కుమార్తె కవిత ఒకసారి ఎంపీగా గెలిచారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఉన్నారు. అయినా వాళ్లది కుటుంబ పాలన అయితది.. ›2వ పేజీలో














## రాయలసీమ లిఫ్టును అడ్డుకోండి

- పనులు చేపట్టకుండా ఏపీని నిలువరించండి
- ప్రాజెక్టును వెంటనే క్షేత్రస్థాయిలో సందర్శించండి
- పనుల పురోగతిని ఎన్జీటీకి, కేంద్రానికి నివేదించండి
- తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడండి
- కృష్ణా రివర్ బోర్డుకు తెలంగాణ సర్కారు లేఖ

›8

ఆంధ్రప్రదేశ్ ఉల్లంఘనపై ఎన్జీటీని ఆశ్రయించాలని నిర్ణయం